**A**

**CCE RR**
**UNREVISED**
**FULL SYLLABUS**

**ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ,**
**ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003**

**KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD,**
**MALLESHWARAM, BENGALURU – 560 003**

**ಎಸ್.ಎಸ್.ಎಲ್.ಸಿ. ಪರೀಕ್ಷೆ, ಜೂನ್, 2023**

**S.S.L.C. EXAMINATION, JUNE, 2023**

**ಮಾದರಿ ಉತ್ತರಗಳು**

**MODEL ANSWERS**

ದಿನಾಂಕ : 12. 06. 2023 ] **ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 04-L**

Date : 12. 06. 2023 ] **CODE NO. : 04-L**

**ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು**

## Subject : First Language — TELUGU

**(ಪುನರಾವರ್ತಿತ ಶಾಲಾ ಅಭ್ಯರ್ಥಿ / Regular Repeater)**

**[ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100**

**[ Max. Marks : 100**

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| **I.** | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు **1** మార్కు) | **6 × 1 = 6** |
| 1. | అత్యవసరము — ఇది ఈ సంధియగును<br>(ఎ) వృద్ధి సంధి (బి) గుణ సంధి<br>(సి) యణాదేశ సంధి (డి) త్రిక సంధి<br>***జవాబు :*** (సి) యణాదేశ సంధి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 2. | మధురక్షణము — ఇది ఈ సమాసమగును<br>(ఎ) తత్పురుష సమాసం (బి) కర్మధారయ సమాసం<br>(సి) ద్విగు సమాసం (డి) చతుర్థీ విభక్తి<br>***జవాబు :*** (బి) కర్మధారయ సమాసం | |
| 3. | కొఱకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు<br>(ఎ) ప్రథమా విభక్తి (బి) ద్వితీయా విభక్తి<br>(సి) తృతీయా విభక్తి (డి) న గణం<br>***జవాబు :*** (డి) చతుర్థీ విభక్తి | |
| 4. | 'శార్ధూలం' — ఈ పద్యపాదానికి చెందిన గణములు<br>(ఎ) భ, ర, న, భ, భ, ర, వ (బి) న, జ, భ, జ, జ, జ, ర<br>(సి) మ, స, జ, స, త, త, గ (డి) స, భ, ర, న, మ, య, వ<br>***జవాబు :*** (సి) మ, స, జ, స, త, త, గ | |
| 5. | జాతి, గుణ క్రియాదులను ఉన్నది ఉన్నట్లుగా చెబితే అది ఈ అలంకారమగును<br>(ఎ) స్వభావోక్తి అలంకారము (బి) అతిశయోక్తి అలంకారము<br>(సి) ఉపమాలంకారము (డి) ఉత్ప్రేక్షాలంకారము<br>***జవాబు :*** (ఎ) స్వభావోక్తి అలంకారము | |
| 6. | ఋషి, ముని, తపస్వి, చిలుక — ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి<br>(ఎ) ఋషి (బి) ముని<br>(సి) తపస్వి (డి) చిలుక<br>***జవాబు :*** (డి) చిలుక | |
| **II.** | **కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు)** | **4 × 1 = 4** |
| 7. | ఆటంకం × నిరాటంకం :: ఆకారం × : ......................... .<br>***జవాబు :*** నిరాకారం | |
| 8. | సంతోషం : సంతసం :: ఆకాశం : ......................... .<br>***జవాబు :*** ఆకసం | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | పదడు = మన్ను :: పసిడి = : ......................... . | |
| | ***జవాబు :*** బంగారం | |
| 10. | య, వ, ర లు : యణ్ణులు :: ఐ, ఔ లు : ......................... . | |
| | ***జవాబు :*** వృద్ధులు | |
| **III.** | **ఒక వాక్యములో జవాబులు రాయండి :** | **7 × 1 = 7** |
| 11. | రామాయణంలో 'అనెగొంది‌ని' ఏమని పిల్చేవారు ? | |
| | ***జవాబు :*** | |
| | రామాయణంలో అనెగొందిని 'కిష్కింద' అని పిల్చేవారు. | |
| 12. | మృగనేత్ర బంగారు చెక్కిలిపై చీకటి ఏమి చేసింది ? | |
| | ***జవాబు :*** | |
| | మృగనేత్ర బంగారు చెక్కిలిపై చీకటి అగరుచుక్కను పెట్టింది. | |
| 13. | వాణిజ్యవేత్త ఎలాంటివాడు ? | |
| | ***జవాబు :*** | |
| | వాణిజ్యవేత్త ఆదాయాన్ని పెంచేవాడుగాను, సొంత ఉద్యోగం చేసుకొనేవాడుగాను ఉంటాడు. | |
| 14. | తెలుగు సీమలోని రైతు జీవితం ఎలాంటిది ? | |
| | ***జవాబు :*** | |
| | తెలుగు సీమలోని రైతు జీవితం విశిష్టమైనది. | |
| 15. | రేపు మీద చూపున్నది ఎవరికి ? | |
| | ***జవాబు :*** | |
| | రేపు మీద చూపున్నది యువతకు మాత్రమే. | |
| 16. | సామెత ఎలా ఏర్పడుతుంది ? | |
| | ***జవాబు :*** | |
| | సామెత 'సామ్యత' నుండి ఏర్పడుతుంది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
| --- | --- | --- |
| 17. | వికటించిన మానవనాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు ఎవరు ?<br>**జవాబు :**<br>వికటించిన మానవనాగరికతకు నిలువెత్తు సాక్ష్యాలు వృద్ధులైన తల్లిదండ్రులు. | |
| **IV.** | **మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** | **10 × 2 = 20** |
| 18. | 'గంగా తుంగలు' ఏ విధంగా సమాన గౌరవాన్ని పొందాయి ?<br>**జవాబు :**<br>గంగాస్నానం పాపాలను పోగొడుతుంది. తుంగాపానం కూడా పాపాలను తొలగిస్తుందని అంటారు. ఇలా గంగా తుంగా నదులు రెండూ సమానంగా గౌరవపాత్రలు. | |
| 19. | ఎలాంటి ప్రాంతాల్లో మేయకూడదని ఆవు దూడకు చెప్పింది ?<br>**జవాబు :**<br>నూతులదరుల్లోను, లోతైనచోట్ల, ఎంత లేతగడ్డి ఉన్నా ఆశతో దాన్ని మేయటానికి వెళ్ళవద్దు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగటానికి వెళ్ళవద్దని ఆవు దూడకు చెప్పింది. | |
| 20. | ఇరులు ధరపై ఎలా కాలు మోపాయి ?<br>**జవాబు :**<br>చీకట్లు నల్లని కాంతులతో భూమిమీద అడుగు పెట్టాయి. నిశ అనే స్త్రీ భుజాలమీద ఎక్కి శిరస్సు మీద నిలబడి, నక్షత్రాలనే స్త్రీల చెక్కిళ్ళను స్పృశించి, ఆకాశంలోకి పాకి, చంద్రుని తాకి, కొండలలోకి దూకగా, మెల్లగా భూమి మీద చీకట్లు అడుగు పెట్టాయి. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 21. | ఫల్గునుడు ఎలాంటి బాధలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు?<br>**జవాబు :**<br>నార చీరలు ధరించి, ఆకులు అలములు తింటూ, ఘోరారణ్యంలో ఆపదల మధ్యలో ఫల్గునుడు బాధలు పడుతున్నాడని కర్ణుడు దుర్యోధనునితో అంటాడు. | |
| 22. | ఉద్యోగి జీవితం ఎలా సాగిపోతుంది ?<br>**జవాబు :**<br>ఒకే విధమైన పని గానుగ ఎద్దులాగా, గతి ఉన్నా ప్రగతి లేనట్లు ఉంటుంది. అందుకు నెలనెలా కచ్చితమైన జీతం అందుతుంటుంది. పై వాళ్ళ సూచనల మేరకు, తన ఆలోచనలతో పని లేకుండా, ఎలాంటి ఒడిదుడు లేకుండా ఉద్యోగి జీవితం గడిచిపోతుంది. | |
| 23. | రైతు పాటించు సంప్రదాయాలేమిటి ?<br>**జవాబు :**<br>పంచాంగములో రైతుకు పరిపూర్ణమైన నమ్మకమున్నది. కొత్త బట్టలు కట్టుకొనుటకు మంచిదినము కావలె, ప్రయాణమునకు మంచి రోజు కావలె, క్షౌరమునకు మంచి దినము కావలె, దుర్ముహూర్తమును, వర్జ్యమును రైతు బాగుగా పాటించునట్టి సంప్రదాయములు. | |
| 24. | సాహిత్య కళాభిజ్ఞతను ఎలా పొందవచ్చు ?<br>**జవాబు :**<br>ప్రాచీన ఆధునిక భావనలకు వడపోతగా తయారైన పద్యగద్య సంకలన గ్రంథాలను తరచు చూస్తూ, వీలైతే కొన్నిటిని కంఠస్థం చేయాలి. ఈ కృషి వల్ల వివరికి వారు సాహిత్యశిల్ప కళాభిజ్ఞతను తమకు తెలియకుండానే పొందగలరు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 25. | సామెత అనే మాట ఇతర భాషల్లో ఏయే పేర్లతో పిలువబడుతున్నది ?<br>**జవాబు :**<br>సామెత అనే మాట ఆంగ్లంలో 'ప్రావెర్బ్' అని, సంస్కృతంలో సూక్తి అని, సుభాషితమని, తమిళంలో పళమొళీ అని, కన్నడంలో గాదె లేక నాణ్ణుడి అని అంటారు. | |
| 26. | 'అక్కడి నిర్వాహకులే కంట తడిపెట్టారట' ఎందుకు ?<br>**జవాబు :**<br>ఇటీవల బెంగళూరులోని ఒక వృద్ధాశ్రమంలో ఒక ముసలితల్లి నేనిక్కడ ఉండలేను బాబూ, నా కొడుకు ఇంట్లో నన్ను వదలి పెట్టండి. మీకు పుణ్యముంటుంది. వాళ్ళు చెప్పులు వదిలే చోటయినా సరే, పడుంటానని బోరున విలపించడం చూచి అక్కడి సిబ్బంది వారే, కంట తడిపెట్టారట! | |
| 27. | పెదతండ్రి ఇంటిలో పాండవులు ఎలా మెలిగారు ?<br>**జవాబు :**<br>పాండుకుమారులు మంచి తెలివితేటలు గలవారు. సహజముగానే వినీతులు. పైగా తండ్రియండ తప్పిన వారగుట చేతను, ఉన్నది పరగృహముగావునను అణగి మణగి మెలగుచు, తాతగారికి, పెదతండ్రిగారికిని, దక్కిన పెద్దలకును విధేయులై, చుట్టాలకు తలలోని నాల్కలై అందరి మన్ననలకును భాజనములైనారు. | |
| V. | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | **2 × 3 = 6** |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|

28. పింగళి సూరన

**జవాబు :**

కాలము : 16, 17 వ శతాబ్ధాల మధ్యకాలంవారు.

ఆస్థానం : శ్రీకృష్ణదేవరాయం ఆస్థానం.

రచనలు : కళాపూర్ణోదయము, రాఘవ పాండవీయం, ప్రభావతీ ప్రద్యుమ్నం.

29. పి.పి. చలపతి రావు

**జవాబు :**

కాలము : ఆధునిక కాలము

రచనాశైలి : నిశిత పరిశీలనం, సులభశైలి, జాతీయమైన పలుకుబడి వీరి రచనలలో గోచరించే ప్రధాన లక్షణాలు.

విశేషాలు : హైదరాబాద్‌లోని బ్రదుకా వాణిజ్యసాయం కళాశాలలో ఆంధ్రోపన్యాసకులుగా పనిచేసి నివృత్తి చెందారు.

**VI. పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము :** **1 × 3 = 3**

30. కారత నీకు దోచెదనొ కాని తనుద్యుతి బాసితిన్ జుమీ.

**జవాబు :**

| భ | ర | న | భ | భ | ర | వ |
|---|---|---|---|---|---|---|
| U I I | U I U | I I I | U I I | U I I | U I U | I U |
| కారత | నీకుదో | చెదనొ | కానిత | నుద్యుతి | బాసితిన్ | జుమీ |

లక్షణములు :

1) పై పాదమునందు వరుసగా భ, ర, న, భ, భ, ర, వ అను గణములున్నవి.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | 2) ప్రతి పాదమునందు 20 అక్షరములు గలవు. | |
| | 3) 1-10 వ అక్షరములకు యతి మైత్రి కలదు. | |
| | 4) ప్రాస నియమము కలదు. | |
| | 5) ఇది వృత్త పద్యము. | |
| | 6) పై పాదము ఉత్పలమాలకు చెందినది. | |
| **VII.** | **కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :** | **1 × 3 = 3** |
| 31. | నల్లకలువలు లాగా ప్రకాశించే చీకట్లు సరస్సులలో వ్యాపించాలి. | |
| | ***జవాబు :*** | |
| | 1) ఉపమేయం : చీకట్లు | |
| | 2) ఉపమానం : నల్లకలువలు | |
| | 3) ఉపమావాచకం : లాగా | |
| | 4) సమానదర్మం : సరస్సులలో వ్యాపించాలి | |
| | ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించి చెప్పుటవలన ఉపమాలంకారమగును. | |
| **VIII.** | **ఏదేని ఒక సామెతలను వివరించడం :** | **1 × 3 = 3** |
| 32. | సాధనమున పనులు సమకూరు ధరలోన. | |
| | ***లేదా*** | |
| | దాసుని తప్పు దండముతో సరి. | |
| | ***జవాబు :*** | |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| IX. | సందర్భములను వివరించండి : | 6 × 3 = 18 |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | గట్టిగా గొల్వ రాఘవుడుండ గంటి.<br>**జవాబు :**<br>*పరిచయం :* పై వాక్యాన్ని గోన బుద్ధారెడ్డి రంచించిన త్రిజటా స్వప్నం పాఠంలోనిది.<br>*సందర్భం :* త్రిజట రాక్షసస్త్రీలతో పలుకుతున్న సందర్భంలోనిది.<br>*వివరణ :* త్రిజట సీతాదేవి దుఃఖాన్ని చూడలేక ప్రక్కకు తొలగి ఒక చోట నిద్రించి కలగని లేచి రాక్షసస్త్రీలను చూచి నేనొక కలగన్నాను. మీకు చెబుతాను వినండని, పట్టాభిషిక్తుడైన రాముడిని దేవతలు కొల్వగా చూచానని తెలుపుటయే దీని భావం. | |
| 34. | ఇంద్ర జాలమనిపించెడి, అర్జును కన్న తల్లివే!<br>**జవాబు :**<br>*పరిచయం :* పై వాక్యాన్ని నండూరి రామకృష్ణమాచార్యులు రంచించిన అజ్ఞాత కాంతేయం పాఠంలోనిది.<br>*సందర్భం :* కర్ణుడు కుంతీదేవితో పలుకుతున్న సందర్భంలోనిది.<br>*వివరణ :* కుంతీదేవి ముసుగు జారిపోగా, చూచి కర్ణుడు ఆమెను కుంతీదేవిగా గుర్తించి ఓ తల్లీ! నీవు మహాపరాక్రమంతులైన కుమారులను కన్న క్షత్రియమాతవు. పాండురాజుగారి దేవేరివి. ఇదంతా ఒక ఇంద్రజాలంగా కనబడుతోంది. నీవు అర్జునుని కన్నతల్లివి అని కర్ణుడు పలుకుటయే దీని భావం. | |
| 35. | హృదయమున పాండవాంగన మెరియ వలదె ?<br>**జవాబు :**<br>*పరిచయం :* పై వాక్యం ఎఱ్ఱాప్రెగ్గడ రచించిన ఘోషయాత్ర పాఠంలోనిది.<br>*సందర్భం :* కర్ణుడు దుర్యోధనునితో పలికిన సందర్భంలోనిది. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | వివరణ : కౌరవుల భార్యలు ఎంతో గొప్ప సంపదలతో తులతూగుచుండటం చూచిన ఆ ద్రౌపది పట్టుదప్పి, తనను తానే నిందించుకొంటూ మనస్సులో బాధపడాలని కర్ణుడు పలుకుటయే దీని భావం. | |
| 36. | అప్పటినుండి తిరోగమనం అన్న మాటకు చోటేలేదు.<br>**జవాబు :**<br>పరిచయం : పై వాక్యం డా. చంద్రశేఖర కంబార పాఠంలోనిది.<br>సందర్భం : కంబారగారి జీవితం గురించి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.<br>వివరణ : కంబారగారి ఆప్తమిత్రుడు దానప్ప మరణంతో బాలప్ప మాష్టారు దారిదీపం అయ్యాడు. ఆయన బెళగావిలోని నాగనూరు మఠంలో చేర్పించగా అక్కడ కృష్ణమూర్తిగారి అభిమానం చూరగొన్నాడు. అప్పటి నుండి కంబారగారి జీవితం పురోభివృద్ధియే గాని తిరోగమనం అన్న మాటకు చోటులేదు అని దీని భావం. | |
| 37. | కాయలతో పాటు కౌరవులును జలజల రాలి పడినారు.<br>**జవాబు :**<br>పరిచయం : పై వాక్యన్ని దీపాల పిచ్చయ్యశాస్త్రి రచించిన కలహకారణం పాఠంలోనిది.<br>సందర్భం : భీముని పిల్లచేష్టల గురించి రచయిత పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.<br>వివరణ : ఒక మారు కౌరవులు కొందరు పండ్ల కొరకు చెట్టెక్కి యుండగా చూచి, భీముడా చెట్టును బిట్టుగా తన్నగా, కాయలతో పాటు కౌరవులును జలజల రాలిపడినారని తెలుపుటయే దీని భావం. | |
| 38. | ఏ పుట్టలో ఏ పామున్నదో ఎరుగుట దుర్లభం కదా!<br>**జవాబు :**<br>పరిచయం : పై వాక్యాన్ని అంతటి నరసింహం రచించిన భువనవిజయం పాఠంలోనిది.<br>సందర్భం : అప్పాజీ రాయలుతో పలుకుతున్న సందర్భంలోనిది.<br>వివరణ : పాండ్యునికి సాయంగా పంపిన నాగమనాయుడు మరలి రాకుండుటచే అతని ప్రవర్తన | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | అనుమానాస్పదమా అని రాయలు అంటాడు. అందుకు అప్పాజీ ఎవరి హృదయంలో ఏముందో తెలుసుకోవటం కష్టము కదా! అని రాయలుతో పలుకుటయే దీని భావం. | |
| **X.** | **పద్య సారాంశమును రాయడం :** | **1 × 4 = 4** |
| 39. | ప్రొద్దుకంటెను ముందె నిద్దురలేచి<br>క్షేత్రలక్ష్మిని భక్తి సేవించువేళ<br>పొంగారు నీ రక్తి పువ్వు పువ్వునను<br>నిండారు నీ శక్తి పండు పండునను!<br>***జవాబు :***<br>పొద్దుపొడవక ముందే నిద్రలేచి, నేల తల్లిని సేవించు వేళ ప్రతి పువ్వులోను రైతు అనురాగం పొంగి పొర్లుతుంది. ప్రతి పండు రైతు శక్తితో నిండుతుంది. | |
| **XI.** | క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : | **1 × 4 = 4** |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 40. | ఆపదలందు ధైర్యగుణ ......................................<br>.................................................................<br>.................................................................<br>....................... ప్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.<br>***లేదా***<br>ఆకాశంబును భూమియున్ ...................................<br>.................................................................<br>.................................................................<br>.................................. యనంతా భక్తచింతామణీ! | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | **జవాబు :**<br>ఆపదలందు ధైర్యగుణ మంచిత సంపదలందుఁ దాల్మియున్<br>భూపసభాంతరాళమునఁబుష్క లవాక్చతురత్వ, మాజి బా<br>హాపటు శక్తియున్, యశమునం దనురక్తియు విద్యయందు వాం<br>ఛా పరివృద్ధియున్, బ్రకృతి సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.<br>**లేదా**<br>ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్<br>నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్<br>నీకుజ్వల్ చదువంగ వ్రాసితివి తండ్రీ! భావ గర్భంబుగా<br>నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్తచింతామణీ! | |
| **XII.** | ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం : | **2 × 4 = 8** |
| | విషయానికి | 3 మార్కులు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 4 మార్కులు |
| 41. | శకుంతలను అత్తవారింటికి పంపునపుడు కణ్వుడు ఎలా బాధ పడ్డాడు ?<br>**లేదా**<br>ఆశ్రమాన్ని వదలి వెళ్ళేటప్పుడు శకుంతల ఎలా బాధ పడ్డది ?<br>**జవాబు :**<br>శకుంతలను అత్తవారింటికి పంపే సమయంలో పెంపుడు తండ్రి అయిన కణ్వుడు ఆమెకు కన్యకాధర్మాలను బోధించి, అనసూయ, ప్రియంవదలు, కొందరు వృద్ధ తపస్వినులను, బుద్ధిమంతులైన ఇద్దరు శిష్యులను తోడుగా పంపుటకు సిద్ధపరుస్తాడు. శకుంతలతో వెళ్ళిరావమ్మా అని చెప్పాలనుకుంటాడు కాని, అంతలోనె ఆమెపై కలిగిన | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | వాత్సల్యంతో కన్నీరు రాగా, మొగం ఆమె వైపు చూస్తాడు. పట్టుదప్పిపోయి కారుతున్న కన్నీటితో జాలి పొంగిపోయింది. మునిశ్రేష్ఠులలోనే, ఇంద్రియాలను జయించిన వాడు కణ్వుడు అంతటి గొప్పవాడే, ప్రేమతో పెంచిన శకుంతలపై, తనకున్న ప్రేమబంధాన్ని తెంచుకోలేక పోయాడు. మధురమైన పెంచిన ప్రేమ అతన్ని బాధించింది. ఇక సామాన్య మానవుడు మోహబంధాల్ని ఎలా వదలించుకోగలడు. | |
| | ***లేదా*** | |
| | శకుంతల ఆశ్రమాన్ని వదలి వెళ్ళేటప్పుడు తన తండ్రి పాదాలకు ప్రణమిల్లి, తండ్రి యజ్ఞం చేసే వేదిక, స్నానం చేసే సరస్సును, చెట్లను, తీగలను, చెట్టు తొర్రలను చూస్తుండి. తిరిగి మళ్ళీ మళ్ళీ వాటినే చూస్తుంది. ఒక వైపు తండ్రిని విడిచిపెట్టి వెళ్ళాల్సి వచ్చినందుకు దుఃఖాశ్రవులు, మరోవైపు అత్తవారింటికి వెళ్ళాల్సివచ్చినందుకు ఆనందాశ్రువులు ఎదపై పడుతుండగా తుడుచుకుంటూ వెళ్ళడానికి అడుగులు ముందుకు వేసి, వెంటనే వెనక్కి తిరిగి వచ్చి తండ్రి పాదాలపై వాలిపోతుంది. కొంతదూరం వెళ్ళి, మరల పరుగెత్తుకొని వచ్చి తండ్రి కడువులో తలపెట్టుకొని కౌగిలించుకుంటుంది. మునుల వైపు చూచి, 'మా అయ్యను జాగ్రత్తగా చూసుకుంటూ ఉండండి' అవి అప్పగిస్తుంది. తదేకంగా తండ్రివైపు చూస్తు నేను వెళ్ళివస్తాను అని కన్నీళ్ళు కారుస్తుంది. అడుగు ముందుకు వేయలేక, వెనక్కి తిరిగి తిరిగి చూస్తూ శకుంతల ముందుకు సాగింది. | |
| 42. | కల్పన మొదటి రోదసీ యాత్రను వివరించండి. | |
| | ***లేదా*** | |
| | కల్పనా చావ్లా బాల్యం మరియు ప్రాథమిక విద్యాభ్యాసాన్ని వివరించండి. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
| --- | --- | --- |

*జవాబు :*

కల్పన 1996 డిశంబర్ 7న షటిల్‌మిషన్‌కు ఎంపికయ్యారు. దానిని STS-87 అని, కొలంబియా అని కూడా పిలుస్తారు. కల్పన మిషన్ స్పెషలిస్టుగా, ప్రైమ్‌రొబోటిక్ ఆరమ్ ఆపరేటర్‌గా పని చేసేవారు. ఈ ప్రయాణంలో ఆమె 252 భూకక్ష్యలలో 6.5 మిలియన్ మైళ్ళు పయనించారు. మొత్తం 376 గం 34 ని॥ సమయం రోదసీలో గడిపారు. ఈ తొలి అంతరిక్షయానంలో ఆమె భూమిని వివిధ కోణాల్లో పోటోలు తీశారు. అందులోని సూక్ష్మాతి సూక్ష్మాంశాలను కూడా సుస్పష్టం చేశారు. బ్లూ బాక్స్‌లతో జీరోగ్రావిటీ మీద శూన్యప్రదేశం లోను, వివిధ అంశాలపై ప్రయోగాలు చేశారు. బలమైన రెండు లోహాలను కలిపితే ఎలా వుంటుందనే విషయంపై కూడా ప్రయోగాలు చేశారు. స్పేస్‌షటిల్‌తో కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌ను నియంత్రించి, షటిల్‌మార్గాన్ని నిర్దేశించారు. శాటిలైట్ నుండి మరమనిషి చేతిలో సూర్యుని పరిశోధించేవారు. అద్భుతమైన ఈ ఫలితాలే ఆమె రెండవ స్పేస్‌మిషన్‌కు ఎంపిక కావడానికి తోడ్పడ్డాయి.

*లేదా*

కల్పనా చావ్లా 1961 జులై 1 వ తేదిన హర్యానాలోని ముల్టాన్ జిల్లా కర్నాల్‌లో జన్మించింది. సంయోగిత, బనారసిలాల్ చావ్లాలు ఆమె తల్లిదండ్రులు. చిన్నతనంలో అల్లరిలో గాని ఆటపాటలలో గాని మగపిల్లలకు ఏ మాత్రం తీసిపోయేది కాదు. జుట్టు కత్తరించుకోవడం, మగపిల్లలతో కలిసి క్రికెట్ ఆడటం వంటిది చేసి 'మగరాయుడు' అనిపించుకొంటుంది. ఆమెలోని తార్కికశక్తి, ఆత్మవిశ్వాసం, విచక్షణాజ్ఞానం, పట్టుదలే భవిష్యత్తులో తన లక్ష్యం వైపు దూసుకు పోవడానికి తోడ్పడ్డాయి.

కల్పన పాఠశాలా విద్యాభ్యాసం, కర్నాల్‌లోని ఠాగూర్

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | విద్యానికేతన్ పబ్లిక్ స్కూల్‌లో జరిగింది. 11 వ తరగతిలో ప్రాజెక్టు గాను, కుజగ్రహాన్ని గురించి వ్యాసం రాసింది. సందర్భం వచ్చినపుడెల్లా ఆకాశం, నక్షత్రాలు, విమానం వాటికి సంబంధించిన చిత్రపటాలు ఆకృతులను తయారు చేసేది. | |
| **XIII.** | **అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం : (ప్రతి జవాబుకు 2 మార్కులు)** | **1 × 4 = 4**<br>**( 2 × 2 = 4 )** |
| 43. | భారతదేశం కథాసాహిత్యానికి ప్రసిద్ధి పొందింది. ప్రాచీన కాలం నుండే భారతీయ సాహిత్యంతో ప్రాచుర్యం పొందిన కథలు ఎన్నో ఉన్నాయి. విష్ణుశర్మ అనే పండితుడు అమరశక్తి అనే రాజు కొడుకులను వివేకవంతులను చేయడానికి పంచతంత్ర కథలను బోధిస్తాడు. వీటిని దాదాపు 200 భాషల్లోకి అనువదించారు. ఈ పంచతంత్ర కథలు మిత్రలాభం మిత్రబేధం, లబ్ధప్రణాశం, అపరీక్షిత కారకం అనే భాగాలుగా ఉన్నాయి. వీటిని తెలుగు లోకి అనువదించిన వారిలో ముఖ్యులు కందుకూరి వీరేశలింగం. వీరేశలింగం పంతులు వీటితో పాటు రాజశేఖర చరిత్ర, ఆంధ్రకవుల చరిత్ర అభాగ్యోపాఖ్యానం అనే రచనలు చేసి శతకాలను నాటకాలను కూడా రాసి గద్యతిక్కనగా ప్రసిద్ధి కెక్కాడు.<br>*ప్రశ్నలు :*<br>అ) పంచతంత్ర కథలు ఏయే భాగాలుగా వున్నాయి ?<br>ఆ) వీరేశలింగం పంతులుగారి రచనలను తెలుపుము.<br>***జవాబు :***<br>అ) పంచతంత్ర కథలు మిత్రలాభం మిత్రబేధం, లబ్ధప్రణాశం, అపరీక్షిత కారకం అనే భాగాలుగా ఉన్నాయి.<br>ఆ) వీరేశలింగం రచనలు రాజశేఖర చరిత్ర, ఆంధ్రకవుల చరిత్ర అభాగ్యోపాఖ్యానం, శతకాలను, నాటకాలను. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| **XIV.** | **ఒకదానికి లేఖ రాయడం :** | | **1 × 5 = 5** |
| 44. | మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవము గురించి వివరిస్తూ మిత్రునికి లేఖ వ్రాయుము. | | |
| | ***లేదా*** | | |
| | మీ వీధిలో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించమనికోరుతూ మున్సిపల్‌శాఖాధికారికి లేఖ వ్రాయుము. | | |
| | ***జవాబు :*** | | |
| | | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | | విషయానికి | 2 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | చిరునామ | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |
| **XV.** | **ఒక వ్యాసమును రాయడం :** | | **1 × 5 = 5** |
| 45. | విద్యార్థులు – క్రమశిక్షణ. | | |
| | ***లేదా*** | | |
| | కంప్యూటర్. | | |
| | ***జవాబు :*** | | |
| | | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | | విషయానికి | 3 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |